క్లుప్తంగా

తెలుగు పంచాంగానికి విరుద్ధంగా నిర్ణయం సరికాదు



మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు

దురాజ్‌పల్లి : దేశ వ్యాప్తంగా ఈ నెల 24న దసరా జరుపుకోవాలని నిర్ణయిస్తే తెలంగాణ ప్రభుత్వం తెలుగు పంచాంగానికి విరుద్ధంగా 23న దసరా నిర్వహించడం హిందూ మనో భావాలను దెబ్బతీయడమే అవుతుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సూర్యాపేట నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అన్ని రాష్ట్రాల్లో ఈ నెల 24న దసరా పండుగ చేసుకోవాలని పంచాంగాధిపతులు, వేద పండితులు తెలిపారని అన్నారు. 30 ఏళ్ల అనుభవం ఉన్న పండితులు సైతం మంగళవారం దశమి పండుగ జరుపుకోవాలని నిర్ణయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి చేయూత

తుంగతుర్తి : కర్విరాల గ్రామంలో నిరుపేద అయిన వల్లపు వెంకన్న కుటుంబానికి హ్యాపీలైఫ్ ఫౌండేషన్ సభ్యులు అండగా నిలిచారు. వల్లపు వెంకన్న వికలాంగుడు కావడంతో పాటు అతడి భార్య ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న హ్యాపీలైఫ్ ఫౌండేషన్ సభ్యులు ఆదివారం వెంకన్న కుటుంబానికి 50 కేజీల బియ్యం, 3 నెలలకు సరిపడ నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హ్యాపీలైఫ్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి రాజబోయిన రాజేష్, సభ్యులు మల్లెపాక చంటి, పాండవుల మహేష్, ఉప్పుల నవీన్, వర్దెల్లి హరీష్, వర్దెల్లి గణేష్, లోకేష్ పాల్గొన్నారు.

టీకా వికటించి బాలుడు మృతి



బాలుడి మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

మద్దిరాల : టీకా వికటించి ఓ బాలుడు మృతి చెందాడు. సూర్యాపేట జిల్లాలో జరిగిన ఈ విషాదకర ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మద్దిరాల మండల కేంద్రానికి చెందిన రాంపాక నాగరాజు, స్వరూప దంపతుల రెండున్నర నెలల కుమారుడికి శనివారం మధ్యాహ్నం వైద్య సిబ్బంది(ఏఎన్‌ఎం)తో టీకా వేయించారు. కొద్ది సేపటి తర్వాత బాలుడికి తీవ్ర జ్వరం వచ్చింది. స్థానికంగా వైద్య సిబ్బంది ఇచ్చిన మందులనే బాలుడికి వాడారు. రాత్రి జ్వరం అధికమై బాలుడు మృతిచెందాడు. టీకా వికటించడంతోనే తమ బాలుడు మృతిచెందాడని తల్లిదండ్రులు ఆరోపించారు. టీకా వేయడంలో వైద్య సిబ్బంది పొరపాటు ఏమీ లేదని, తల్లిదండ్రుల నిర్లక్ష్యం కారణంగానే బాలుడు తీవ్ర అస్వస్థతకు గురై మృతిచెందాడని మండల వైద్యాధికారిణి అశ్రితారెడ్డి తెలిపారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు రంగు రంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ఆయా గ్రామాల్లోని ప్రధాన సెంటర్లలో, చెరువుల వద్ద ఉంచి ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్





సూర్యాపేటలోని సద్దల చెరువు వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు, వివిధ ఆకృతుల్లో ఉన్న బతుకమ్మలు



సెల్ఫీ దిగుతున్న మంత్రి జగదీష్ రెడ్డి దంపతులు



పెన్‌పహాడ్ : అనంతారంలో వేడుకల్లో పాల్గొన్న అదనపు ఎస్పీ, తదితరులు



సూర్యాపేటలో బతుకమ్మతో..



తిరుమలగిరిలో భారీ బతుకమ్మ



తుంగతుర్తి : తూర్పుగూడెంలో..



తిరుమలగిరిలో..



అర్వపల్లి : కుంచమర్తిలో..



నాగారం పసునూరులో..



తుంగతుర్తి : గానుగుబండలో..



తిరుమలగిరి : తొండ గ్రామంలో..





సూర్యాపేటలో బతుకమ్మతో చిన్నారి, మహిళలు



మద్దిరాల : కుక్కడం గ్రామంలో..



అర్వపల్లి : కొత్తగూడెంలో..



ఆత్మకూర్ (ఎస్) : ఏపూరులో..



నూతనకల్‌లో..



నాగారం : ఈటూరులో..



నూతనకల్‌లో..



సూర్యాపేటలోని విద్యానగర్‌లో బతుకమ్మలను పేర్చుతున్న మహిళలు



తుంగతుర్తిలో పెద్ద బతుకమ్మతో..



అర్వపల్లి : కొమ్మాలలో..



నాగారంబంగ్లాలో..



చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో..

డాక్టరేట్ పొందిన వ్యక్తికి సన్మానం



డాక్టరేట్ గ్రహీతను సన్మానిస్తున్న గ్రామస్తులు

నూతనకల్ : మండల పరిధిలోని వెంకెపల్లి గ్రామానికి చెందిన మెట్టు మహేశ్వర్‌రెడ్డి డాక్టరేట్ పొందడంతో గ్రామస్తులు ఆదివారం ఆయనను ఘనంగా సన్మానించారు. భౌతికశాస్త్రంలో సోడియం బ్యాటరీస్‌పై ఉస్మానియా యూనివర్సిటీలో మహేశ్వర్‌రెడ్డి చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాతంగి సోమనర్సమ్మ, ఎల్లయ్య, వెంకట్‌రెడ్డి, అనంతరెడ్డి, సైదులు, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



బీఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు

చివ్వెంల : మండల పరిధిలోని వాల్యతండా, జగనాతండా గ్రామాలకు చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వాల్యతండా సర్పంచ్ ధరావతు శిరీష వీరన్న, మాజీ ఎంపీటీసీ పబ్బు సైదులు, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ దస్తగిరి, రావిచెట్టు సత్యం, షేక్ నాగులు మీరా, మున్న సైదులు పాల్గొన్నారు.

మహాసభ కరపత్రాల ఆవిష్కరణ



వట్టిఖమ్మంపహాడ్‌లో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

చివ్వెంల : ఎస్సీ వర్గీకరణ సాధన కోసం హైదరాబాద్‌లో నవంబర్ 7న జరిగే ఎమ్మార్పీఎస్ మహాసభకు తరలివాలని కోరుతూ ఆదివారం వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సమాఖ్య రాష్ట్ర కోశాధికారి చింత జాన్ విల్సన్, ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ చెరుకుపల్లి కిరణ్ కుమార్, దపుకు పెద్ద మల్లయ్య, కలకొండ రామయ్య, చెరుకుపల్లి సుదర్శన్, దపుకు చిన్న మల్లయ్య, చిలక మల్లయ్య, గోగుల రాజ్ కుమార్, వల్లపట్ల క్రిష్ణ, చెరుకుపల్లి రామస్వామి, చిలక రమేష్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

అర్వపల్లి : ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని మండల వ్యవసాయ అధికారి ఆర్.శశిధర్‌రెడ్డి కోరారు. ఆదివారం అర్వపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మల్లేష్, ఏఈఓ శోభారాణి, సీసీలు నగేష్, చందు, పద్మావతి, వీఓఏలు కొప్పోజు రజిత, కుంకుడుపాల రేణుక, కేంద్రం నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.



అర్వపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఓ శశిధర్‌రెడ్డి

దుర్గామాత శరన్నవరాత్రోత్సవాలు



తిరుమలగిరిలో పూజలు చేస్తున్న భక్తులు



తిమ్మాపురంలో ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, తదితరులు



మద్దిరాల : కుక్కడంలో అన్నదానం..

మద్దిరాల : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఆదివారం దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగాయి. ఈ సందర్భంగా ఎనిమిదో రోజు అమ్మవారు దుర్గామాత రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది. కుక్కడం గ్రామంలో ఆదర్శయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండ్ల కొమరయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : తిమ్మాపురంలో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, టీఎంపీఎస్ రాష్ట్ర చైర్మన్ ఈదునూరి సంతోష్‌ముదిరాజ్‌లు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా మండపాల వద్ద అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్‌పీతోనే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి



ఎర్ర సూర్యాతండాలో బీఎస్‌పీలో చేరుతున్న నాయకులు

చివ్వెంల : బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్‌పీ)తోనే సూర్యాపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఎర్ర సూర్యాతండా, మున్యానాయక్ తండా, బి.చందుపట్ల గ్రామాల నుంచి వివిధ పార్టీల కార్యకర్తలు, నాయకులు ఆదివారం ఆయన సమక్షంలో బీఎస్‌పీలో చేరారు. ఈ సందర్భంగా జానయ్య వారిని పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు బీఎస్‌పీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేశబోయిన సురేష్, గడ్డం సైదులు యాదవ్, ధరావతు వీరన్న, బారి అశోక్ యాదవ్ పాల్గొన్నారు.

చిల్లర రాజకీయాలు మానుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న సైదులు

భానుపురి : బడుగు, బలహీన వర్గాలపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్న బీఆర్‌ఎస్ తన చిల్లర రాజకీయాలను మానుకోవాలని బహుజన సమాజ్ పార్టీ ఆత్మకూరు మండల ఇన్‌చార్జ్ బొల్లె సైదులు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల పక్షాన పోరాడుతున్న వట్టె జానయ్యయాదవ్ వైపు నిలబడిన వారిని డబ్బులకు అమ్ముడుపోయిన వారిగా బీఆర్‌ఎస్ నాయకులు అధికార మదంతో దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఈ తొమ్మిదేళ్ల కాలంలో ఎంతోమంది నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారని, వారికి మంత్రి జగదీష్‌రెడ్డి ఎంత ఇచ్చి చేర్చుకున్నారో లెక్కలు చెప్పాలన్నారు. తనపై విష ప్రచారం చేస్తున్న నాయకులు ఆరోపణలను నిరూపించాలని, ఇందుకోసం ఎక్కడైనా చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణలత, ప్రసాద్, స్టాలిన్, పిడమర్తి ఉపేందర్, దాసరి శ్రీను, చెరుకుపల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.